ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట




# గోదావరి వరద ఉధృతి పరిశీలన



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జిల్లాలోని కాళేశ్వరం పుష్కర ఘాట్ తీరం వద్ద కొనసాగుతున్న గోదావరి వరద ఉధృతిని మంగళవారం జిల్లా అదనపు ఎస్పీ బోనాల కిషన్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, వాయు గుండం ప్రభావంతో ఎగువ ప్రాంతాల నుండి వరద ఉధృతి భారీగా పెరుగుతుండటంతో గోదావరి ఉధృత రూపం దాల్చి ప్రవహిస్తోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి తీర పరిసర ప్రాంతా లకు వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనపు ఎస్పీ వెంట కాటారం డిఎస్పీ రాంమోహన్ రెడ్డి, మహాదేవపూర్ సిఐ రామచందర్‌రావు, కాళేశ్వరం ఎస్ఐ చక్రపాణి, కానిస్టేబుల్ కనకయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.



## భారీ వర్షంతో నీట మునిగిన పంటలు

**ప్రజాపక్షం/రేగొండ :** రేగొండ మండలం లోని పోచం పల్లి గ్రామానికి చెందిన రైతుల పొలాలు నీట మునిగాయి. గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వలన పోచంపల్లి గ్రామానికి చెందిన, పెంట రవి, అన్నారపు రాజేందర్, రైతుల పొలాలు వరద నీటితో మునిగాయి. మండల వ్యాప్తంగా కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన పత్తి, వరి, మిరప, మొక్కజొన్న పంటలు పూర్తిగా వరదలతో కొట్టుకుపోయిన సంఘటన చోటు చేసుకున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు జన జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. రైతులు అప్పులు తెచ్చి పంటలు సాగు చేస్తున్న వాతావరణ ప్రభావం వల్ల కురుస్తున్న అధిక వర్షాలకు రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మండలంలోని రైతుల పంటలను సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు పరిహారం అందించే విధంగా చూడాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

# సీరోల్ ఎస్ఐ నగేష్‌కు అభినందన



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** శబాష్ మహబూబాబాద్ పోలీస్ అంటూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పోలీసులను ప్రశంసలతో ముంచెత్తారు. వరద బాధిత ప్రాంతాలను సందర్శించిన సీఎం విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలు లెక్క చేయకుండా ప్రజలను కాపాడి ఎటువంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా పహారా కాస్తూ తినడానికి ఆహారం అందించి ప్రజలకు అండగా నిలవడాన్ని ముఖ్యమంత్రి కొనియాడారు. భారీ వర్షం ధాటికి మరిపెడ మండలంలోని సీతారాం తండాను వరద ముంచెత్తడంతో సమాచారం తెలుసుకుని ప్రజలను ఎత్తైన ప్రదేశానికి చేర్చే క్రమంలో ఓ వృద్ధురాలిని జోలె కట్టి స్వయంగా ఎత్తుకుని వెళ్లిన సీరోలు ఎస్సై నగేష్‌ను ముఖ్యమంత్రి శాలువాతో సన్మానించి అభినందించారు.

# చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న నలుగురి అరెస్ట్



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్‌లో చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న నలుగురిని ఇంతెజార్ గంజ్ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు సంబంధించిన వివరాలను వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ మంగళవారం విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాజీపేట దర్గాకు చెందిన సాల్మన్, హైదరాబాద్ బాలనగర్‌కు చెందిన అఫ్రోజ్, కాజీపేటకు చెందిన అవినాష్, రఫిక్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి బండారు గొలుసు, పల్సర్ బండిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీఐలు శివకుమార్, తుమ్మ గోపిలతోపాటు ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ద్రోహి

## అభివృద్ధి కార్యక్రమాలను విమర్శిస్తే ఊరుకోం



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సునీతరెడ్డి కాంగ్రెస్ పార్టీ ద్రోహి అని కాంగ్రెస్ పార్టీ మెదక్‌జిల్లాఅధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డిలు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గత పది సంవత్సరా కాలంలో టిఆర్ఎస్ పాలనలో నర్సాపూర్ అభివృద్ధి దూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి వెళ్లిపోయిన సునీత రెడ్డి కాంగ్రెస్ పార్టీ ద్రోహిగా నర్సాపూర్‌నియోజకవర్గంలోనిలిచిపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీని వదిలి బిఆర్ఎస్ పార్టీలో చేరావన్నారు. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోనే ఇప్పటివరకు ఉన్నారన్నారు. ప్రోటోకాల్ పై రాద్ధాంతం చేసే ఎమ్మెల్యే సునీత రెడ్డి హత్నూర కౌడిపల్లి మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ విరుద్ధంగా నిర్వహించడం ఎంతవరకు సమంజసం అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులపై విమర్శిస్తే ఊరుకునేది లేదని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల పై మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అందరికీ సమాన న్యాయం జరుగుతుందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆగిపోయిన చెక్కులను సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మళ్లీ విడుదల చేశారని తెలిపారు. టిపిసిసి రాష్ట్ర నాయకురాలు సుహాసిన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సుజాత మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, లలిత నర్సింగ్ రావు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్ నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, కౌడిపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, హత్నూరమండల అధ్యక్షుడు కృష్ణ, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, హత్నూర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం, మాజీ ఎంపీటీసీ గుర్రాల లక్ష్మి అశోక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజ్మత్, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పొంగుతున్న గోదావరి



**ప్రజాపక్షం / జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** బంగాళ ఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో గత 3 రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువులు, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరి పరవల్లు తొక్కుతు ఉంపొంగుతుంది. గత మూడు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి వద్ద నీటి ప్రవాహం ఉరకలేస్తుంది.గోదావరి తీరం త్రివేణి సంఘమం వద్ద గోదావరి నది నిండుకుండను తలపిస్తుంది.గోదావరిలో ప్రస్తుతం 11.900 మీటర్ల ఎత్తు ప్రవమిస్తుంది.అలాగే మేడిగడ్డ లక్ష్మి బ్యారేజీ లో 96.80 /100.00 మీటర్ల కెపాసిటి,16.17 టిఎంసిల కాగా టోటల్ 9,02550/9,02,550 క్యూసెక్‌లు హౌట్,ఇన్‌ఫ్లో ,ఉండగా 85 గేట్లను ఎత్తివేసిఅధికారులు దిగువకు నీరు వదులుతున్నారు. భూపాలపల్లి మండలం భీమ్ ఘనపురం,గణపురం మండలం గణపసముద్రం చెరువు లు ఈ వర్షాలకు నిండుకుండను తలపిస్తున్నాయి.కాకతీయుల కాలం నాటి చెరువులు మత్తల్లు పడుతు జలకల ను సొంతరించుకున్నాయి.టేంతరించుకున్నాయి మండలం చలి వాగు,మోరంచపల్లి మోరంచవాగు,ఓడేడు మానేరు వాగులు పొంగి పొర్లుతున్నాయి. కాళేలేశ్వరం వద్ద గోదావరి ఉగ్రరూం దాల్చడంతో కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ ఖరే పరిశీలించి భద్ర ఏర్పాట్లను పరిశీలించి తగుచర్యలు తీసుకున్నారు.

**జిల్లా వ్యాప్తంగా వర్షపాత నమోదు వివరాలు :** గత మూడు రోజలుగా కురుస్తున్న ఆకాల వానలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 11 మండలాలలో వర్షాపాతం నమోదు ఈ విధంగా ఉంది.మహదేవ్ పూర్3.2,పలిమెల4.2,మహముత్తారం3.4,కాటారం1.8,మల్హార్ రావు5.8,చిట్యాల5.2,5,మొగుళ్లపల్లి 6,రేగొండ 3.2, గణ పురం ఎం2,భూపాలపల్లి 3.8గా నమోదు కావడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 43.6 శాతం గా నమోదు అయ్యింది. ఆస్తి ,ప్రాణ నష్టం జరగలేదు దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## బాధితులకు పరామర్శ



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల వ్యాప్తంగా గత మూడు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో కూలిన ఇంటి బాదితులను మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామర్శిం చారు. ఈ మేరకు నందిగామ, నార్లాపూర్ కల్వ కుంట గ్రామాల్లోని పర్యాటించి భారీ వర్షాలకు కూలిన ఇంటి బాదిత కుటుంబాలను పరామర్శిం చారు. నందిగామ గ్రామంలో బ్రహ్మచారి ఇంటి వద్ద పూర వీదుల గుండా వచ్చే నీరు చెరువులకు వెళ్ళకుండా ఎన్‌హెచ్ 765 డిజి వలన ఇళ్ల మధ్య లోకి రావడాన్ని పరిశీలించారు. వెంటనే డీఈకి పోన్ మాట్లాడి గ్రామంలో ఎవ్వరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా కాల్వలు పూర్తి చేయాలని ఆదే శించారు. అనంతరం నార్లాపూర్ గ్రామంలో ఈ మధ్య కాలంలో మరణించిన బ్రహ్మం కుటుం బాన్ని పరామర్శించారు. కల్వకుంట గ్రామంలో భారీ వర్షాలకు కూలిన ఇంటి కుటుంబాన్ని పరా మర్శించారు. మండలంలోని కాంగ్రెస్ యూత్ నాయకుడు రాంచందర్ నాయక్ స్వంత ఖర్చు లతో కొనుగోలు చేసిన టార్పాలిన్ మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు చేతుల మీదుగా వల్లపు మల్లేశం, కండ్లకోయ లక్ష్మి, గుర్రం శ్రీశైలం కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంజా మహేం దర్, నసీరుద్దీన్, వెంకటగౌడ్, రవీందర్ రెడ్డి, అమ రసేనారెడ్డి, నర్సింహ్మారెడ్డి, ఆకుల బాలయ్య, భూమా గౌడ్, లక్ష్మణ్ గౌడ్, సులేమాన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## రుణమాఫీకి కుటుంబ సభ్యుల నిర్ధారణ



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల పరి ధిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం నాడు రుణమాఫీకి కుటుంబ సభ్యుల నిర్ధారణకు ధరాఖా స్తులు తీసుకుంటున్నట్లు మండల వ్యవసాయ అధి కారి సోమలింగారెడ్డి పేర్కోన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.2 లక్షల రుణ మాఫీ చేయడానికి రేషన్ కార్డు లేని వారి వద్ద నుంచి కుటుంబ సభ్యుల ఆదార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, పట్టా పుస్తకాలతో కుటుంబ సభ్యుల నిర్ధారణకు ధరాఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యసాయ విస్తరణాదికారులు శ్రీలత, రాజు, మౌనిక, గ్రామా రైతులు దుబాసి నర్సింలు, బోర్ర బుదయ్య, శ్రీనివాస్ రెడ్డి, పోలు శ్రీనివాస్, కొమ్మాట దేవరాజు, రాజు యాదవ్, నీరుటి నారాయణ తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం

### డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



ప్రజాపక్షం/గజ్వేల్: ప్రైవేటు విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వర్గల్ మండలం బొర్రగూడెం పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రైవేట్ స్కూల్ లకు తీసిపోని విధంగా బోర్ర గూడెం పాఠశాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యా యుల కృషి ఎంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. దీంతో సమీప గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో పిల్లలు చదువుకో వటానికి రావడంతో పాటు, తల్లిదండ్రులు ముందుకు వచ్చి మౌలిక సౌకర్యాలు కల్పించుకోవడానికి కృషి చేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా బొర్రగూడెం పాఠశాల నిలిచినట్లు తెలిపారు. పాఠశాలలో నెలకొన్న గదుల కొరతను ఉపాధ్యాయులు ఆయన దృష్టికి తేగా... త్వరలోనే విద్యాశాఖ అధికారులతో పాఠశాల సంద ర్శించి సమస్యలు పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి తనవంతుగా కృషి ఉంటుందని హామీ ఇచ్చారు. పలు గ్రామాల నుంచి బస్సులు ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రులు విద్యార్థులను పంపించండి గొప్ప విషయమని అన్నారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యాబోధన అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆయన వెంట నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, నేతలు రహీం, చెన్నయ్య, కరుణాకర్, సమీర్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందుగా ఆయన గజ్వేల్ తూప్రాన్ రోడ్డు నుంచి చందాపూర్ (ఫాతిమా నగర్) కు వెళ్లే దారి వర్షా లతో దెబ్బతిని రాకపోకలకు ఇబ్బంది కలుగుతుండగా, ఆ రోడ్డును నర్సారెడ్డి పరిశీలించారు. పంచాయతీరాజ్ డిఇ ప్రభాకర్ తో మాట్లాడి దారి పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షా లతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తు చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు.

# తప్పుడు పద్ధతులతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు



ప్రజాపక్షం/గజ్వేల్ : విద్యార్థులు తప్పుడు పద్ధతులతో కష్టాలు కొనితెచ్చుకోవద్దని, జీవితాలు నాశనం చేసుకోవ ద్దని గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మహిళా ఇన్స్పెక్టర్ దుర్గా పేర్కొన్నారు. మంగళవారం క్షీరసాగర్ హంస మెడికల్ కళాశాలలో విద్యార్థులకు వివిధ అంశా లపై చైతన్యం చేసిన సందర్భంగా ఆయన ప్రసంగిం చారు. ముఖ్యంగా మహిళల రక్షణ చట్టాలు. ర్యాగింగ్, ఇవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. ర్యాగింగ్ ఎంత మాత్రం మంచిది కాదని అన్నారు. సోషల్ మీడియాకు దూరం ఉంటే భవిష్యత్ అద్భుతంగా ఉంటుందని తెలిపారు. మహిళల భద్రతకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి హాస్పిటల్, కాలేజీలలో ఫైండ్స్ బుక్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది, అధికారులు హాస్పిటల్ సందర్శించి స్థితిగతులను తెలు సుకోనున్నట్లు పేర్కొన్నారు. సీసీ కెమెరాల పనితీరును ప్రతిరోజు మానిటర్ చేసుకోవాలని సూచించారు. విద్యా ర్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో మరియు వాట్సాప్ కు వచ్చే మెసేజ్లు చూసి వదిలేయాలని, సైబర్ నేరస్తులు వివిధ రకాల అంశాలతో సైబర్ నేరాలు చేస్తున్నారని తెలిపారు. ర్యాగింగ్ మన సంస్కృతి కాదని, ర్యాగింగ్ తో పైపాచిక ఆనందం పొందితే జీవితాలు నాశనం అవుతాయని, ర్యాగింగ్ కు పాల్పడితే కాలేజీ నుంచి పంపించడం, కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. భవి ష్యత్తులో కాబోయే డాక్టర్లు అయినందున క్రమశిక్షణ, మంచితనం, మానవత్వం, ఓపిక, పెద్దలను, గురువు లను గౌరవించడం చాలా ముఖ్యమని అన్నారు. డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండా లని, పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించా లని, కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే డయల్ 100 కు కాల్ చేసి తక్షణ సహాయం పొందాలని కోరారు. షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343, మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435, హైద రాబాద్ ఉమెన్ సేఫ్టీ వింగ్ 9440700906, 040 27852246 ఫోన్ చేసినచో మరియు (ఫేస్ బుక్, sdptsheteam,)(మెయిల్,sdptsheteam gmail.com), సమాచారం అందించాలని, అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్ కుమార్, కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ నూరుస్ సాహెర్ ఖాన్, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస బాబు, ప్రొఫసర్లు, గజ్వేల్ షీటీమ్ ఏఎ స్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టే బుల్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## హరీష్ రావు వాహన శ్రేణిపై దాడి సిగ్గుచేటు

ప్రజాపక్షం/గజ్వేల్: వరద బాధితులను పరామర్శించ డానికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావు ఇతర ఎమ్మె ల్యేలు, పార్టీ నాయకుల కాన్వాయ్ పై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడం సిగ్గుచేటని రాష్ట్ర అటవీ అభి వృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తీవ్ర వర్షాలతో నష్టపోయిన వరద బాధి తులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవ హరించగా, ఆదుకోవడాన్ని కూడా వారు జీర్ణించుకోలే కపోతున్నట్లు విమర్శించారు. ఆయితే వరదల్లో చిక్కు కున్న వారి ప్రాణాలను కాపాడడంలో అలసత్వం కొ ట్టొచ్చినట్లు కనబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వరదబాధితులకు కనీసం తాగునీరు, ఆహారం అందిం చలేక పోయిందని ఆరోపించారు. కాగా ప్రభుత్వం పట్టించుకోకుండాఖమ్మం,సూర్యాపేటతదితర ప్రాంతా లలో మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ తదిత రులు వరద బాధితులను పరామర్శించి ఆదుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే చేతనైన సహా యం చేయాలని, అంతేగాని సహాయం చేస్తుంటే అడ్డు కొని దాడులు చేయడం సిగ్గుచేటని నిలదీశారు. రాష్ట్రం లో మంత్రులకు, ముఖ్యమంత్రి కి మధ్య సయోధ్య లేదని, ఉంటే ఇంత ప్రాణ నష్టం జరిగేది కాదని చెప్పారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ఇం డ్లు కోల్పో యిన బాధితులకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ 25 వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక పండుగ నిర్వహించుకోవాలి



ప్రజాపక్షం/పాపన్నపేట: ప్రజలు ప్రశాంత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఎస్సైసార శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వినాయక మండపాల నిర్వాహకులతో మంగళవారం పాపన్నపేటలోని మంజీరా గార్డెన్స్ లో శాంతి సమా వేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బం దులు లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండ పాల ఏర్పాటుకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని సూచిం చారు. నిమర్జన సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద రాత్రివేళ కాపాల ఉండాలని చెప్పారు. భక్తి శ్రద్ధ లతో పండుగను జరుపుకోవాలన్నారు. ఏఎస్ఐ సంగన్న, సిబ్బంది బస్వరాజ్, దుర్గాప్రసాద్, నానుసింగ్, ప్రవీణ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలపై దిశానిర్దేశనం

ప్రజాపక్షం/గజ్వేల్; ప్రజలు పండుగలను ప్రశాంత వాతావర ణంలో జరుపుకోవాలని వర్గల్ ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులకు ఆయన మంగళ వారం అవగాహన కల్పించారు. ఆధ్యాత్మిక చింతన, భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని చెప్పారు. వినాయక మండపాల వద్ద డీజేలకు అనుమతిలేదని, ఐక్యంగా ఉండి వినాయక నవరాత్రి ఉత్స వాలను ప్రశాంత వాతావరణంలో పూర్తిచేయాలని కోరారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరం అందించాలని స్పష్టం చేశారు. నిమజ్జనం రోజున చెరువుల వద్ద ఉత్సవ కమిటీ నిర్వా హకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మంటపాల నిర్వాహకులు విధిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.

## పర్యావరణ పరిరక్షణ లక్ష్యం

ప్రజాపక్షం/గజ్వేల్: పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా 20 ఏళ్లుగా మట్టి గణపతులు పంపిణీ చేస్తున్నట్లు రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామరాజు పేర్కొన్నారు. పర్యావరంణ కాపాడని పక్షంలో ప్రకృతి ఆగ్రహించి కష్టాలు తెచ్చిపెడుతుందని హెచ్చరించారు. గజ్వేల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక ప్రచారంతో పర్యావరణా నికి దోహదపడే మట్టి గణపతులను స్వయంగా తయారుచేసి ఉచి తంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టర్ ఆప్ ప్యారిస్ తో తయా రైన విగ్రహాలతో రసాయనాలు వెలుబడి పర్యావరణానికి కీడు చేస్తుందని, చెరువులో వేయడం వలన చేపలు, ఇతర జీవరాసులకు ముప్పు కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాలు దృష్టిలో పెట్టుకుని మట్టి గణపతులే శ్రేయస్కరమని వివరించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం : ఎడిఏ బాబునాయక్

ప్రజాపక్షం/గజ్వేల్ : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని, అయితే వారి పదవీకాలంలో అందించిన సేవలే చిరస్థాయిగా నిలు స్తాయని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ స్పష్టం చేశారు. గజ్వేల్, కోండపాక, రాయిపోల్ మండలాలో గత ఆరేండ్లుగా పనిచేసిన కోండపాక ఏఓ ప్రియదర్శిని, కోమటిబండ ఎఈఓ వెన్నెల, వడ్డేపల్లి ఎఈఓ మధులీకశ్రీ, మర్పడగ ఎఈఓ విష్ణు కుమార్, రాయపోల్ ఎఈఓ ప్రశాంత్ బదిలీ కాగా, మంగళవారం వారిని ఘనంగా సన్మానించి ఆయన మాట్లాడారు. ఉద్యోగరీత్యా బదలీ తప్పదని, విధి నిర్వహణలో రైతులకు చేసిన మంచి సేవా పనులే గుర్తుండి పోతుందని, సంతృప్తినిస్తుందని తెలిపారు. అయితే కుటుంబ సభ్యు లుగా, స్నేహభావంతో విధులు నిర్వహించిన సిబ్బంది బదిలీపై వెళ్తుండడం బాధగా ఉందని ఆయన వివరించారు. ఈ కార్యక్ర మంలో ఏఓలు నాగరాజు, శివరామకృష్ణ, గోవిందరాజు, నరేష్, ఎఈఓలు గణేశ్, నర్సింలు, జ్యోతి,మాధవి, అనూష, శ్రీహరి, ప్రియాంక,సంధ్యా, సిబ్బంది భరత్, మల్లేశం, మసూద్ పాల్గో న్నారు.

## వర్షాలకు కూలిన ఇల్లును పరిశీలించిన ఎమ్మార్వో



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామంలో భారీ వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లను మంగళవారం స్పెషల్ అధికారి స్థానిక తహసిల్దార్ సురేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు గ్రామంలో 12 మంది ఇండ్లు కూలిపోయాయన్నారు. ఇంట్లో కూలిపోయిన వారి వివరాలను పై అధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ కార్యదర్శి ప్రేమ, గ్రామస్తులు బైండ్ల నందు, కిష్టయ్య, స్వామి, నర్సింలు, ఎల్లం, రాజేశం,తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం



**ప్రజాపక్షం/కొల్చారం:** మన పెరటి తోటల్లో పండించే ఆకుకూరలు, కూరగాయలు, ఇళ్లలో లభించే చిరుధాన్యాలతో బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తయారు చేసుకోవాలని ఐసిడిఎస్ కొల్చారం సెక్టార్ సూపర్వైజర్ శశికళ తెలిపారు. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం పౌష్టికాహార వారోత్సవాలను పురస్కరించుకొని బాలింతలు, గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యం అని, బలవర్ధకమైన ఆహారంతో రోగాలు దరిచేరవని తెలిపారు. చిన్నపిల్లలు, మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే గుడ్లు, పాలు, పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంజుల, నీరజ, మేఘమాల, స్వరూప, ఆశ వర్కర్లు రాణి, కవిత, ఏఎన్ఎం, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## దుర్గామాతా క్షేత్రంలో లలిత పారాయణం

**ప్రజాపక్షం/అక్కన్నపేట:** శ్రావణ మాసాన్నీ పురస్కరించుకొని మంగళవారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలోని శ్రీ దుర్గామాత ఆలయ క్షేత్రంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డిమంజూల దంపతుల ఆధ్వర్యంలో వేద పురోహితుడు నాగిళ్ళ పవన్ కుమార్ శర్మ వేద మంత్రోచ్ఛరాణల నడుమ హుస్నాబాద్ పట్టణానికి చెందిన వైశ్య కమ్యునిటీ మాశెట్టి రా ణి, నార్ల విజయలక్ష్మి బృందంతో పాటు,అక్కన్నపేటకు చెందిన మహిళలు వైభవోపేతంగా శ్రీ దుర్గామాత అమ్మవారికి లలిత పారాయణం,లలిత సహస్రనామాలు,మణిద్వీప వర్ణన పాటించారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ అమ్మవారి సహస్రనామం పారాయణ చేయాలన్న ఆలోచన రావటం ఎన్నో జన్మల పుణ్య ఫలం అని వ్యాఖ్యానించారు.శ్రీ లలితా సహస్రనామం కేవలం 1000 నామాలు మాత్రమే కాదు,అది ఒక శాస్త్రం అని పేర్కొన్నారు.అనంతరం అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహాహారతి గావించారు.

# గురువులకు ఘన సన్మానం

### పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**ప్రజాపక్షం/అక్కన్నపేట:** ఎక్కడెక్కడో స్థిరపడి ఉద్యోగాలు చేస్తూ బిజిగా గడిపే వారంతా ఆత్మీయంగా కలుసుకున్నారు. పదిహేనేండ్ల తర్వాత వారు కలుసుకొని తమ తీపి జ్ఞాపకాలను మరోసారి పంచుకున్నారు.సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 200203లో పదోతరగతి పూర్తి చేసిన 61 మంది పూర్వ విద్యార్థినీ,విద్యార్థులు తరలి వచ్చి ఆదివారం హుషారుగా గడిపారు.తమ తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు.అంతకుముందు తమకు విద్య భోదించిన గురువులను శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.నేటి తరం విద్యార్థులకు క్రమశిక్షణ కల్గిన విద్యాబుద్ధులు నేర్పించాలని వారు సూచించారు. ప్రతీ విద్యార్థి జీవితంలో గురువు పాత్ర అత్యంత కీలకమైనదని,విద్యార్థి భవిష్యత్తుకు దిశా నిర్ధేశం చేసేది గురువేనని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు శ్రీధర్‌రాజు,శ్రీవాస్,శంకర్‌రెడ్డి,తిరుపతిరెడ్డి,విజయ్‌కుమార్,విశ్రాంత ఉపాధ్యాయులు నారాయణరెడ్డి,సత్యనారాయణరెడ్డి, సత్యనారాయణ వడ్డెపల్లి మల్లేషం,మల్లారెడ్డి,పూర్వ విద్యార్థులు భూక్య క్రిష్ణ,మొగిలి సుమన్,కాశబోయిన రాజు,కాశబోయిన అశోక్,దూలం అజయ్,సూరంపెల్లి గౌతమ్,మంకిడి రవీందర్,కర్ణకంటి చంద్రశేఖర్,లావుడ్యా వీరన్న,బూర లావణ్య, చాట్ల సునిత తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి కోసం పాదయాత్ర




**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** విశ్వశాంతి లోక కళ్యాణం కోసం వీర శైవ లింగాయత్ సమాజ్ చేపట్టిన మహా పాదయాత్ర అగూర్ శివరాజ్ సిద్ధాపురం అరుణ్‌ల ఆద్వర్యంలో దిగ్విజయం అయ్యింది. జహీరాబాద్ పట్టణంలోని రాచన్న స్వామి ఆలయం నుండి ప్రారంబమై బిడం పేట్ లోని రాచన్న మందిరానికి చేరుకొంది. ముఖ్య అతిథులుగా మాజీ జహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు బిబిపాటిల్ డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు పాల్గొని లోకకళ్యాణర్థం పాదయాత్ర చేయడం పట్ల వారు అభినందించారు. వర్షంలోనే పాదయాత్ర సాగిందివ. జిల్లా అద్యక్షులు మధు, శేఖర్ ప్రదాన కార్యదర్శి అనిమిశెట్టి, జయప్రకాష్ ,ఉపాద్యక్షులు గందికి రాజు ట్రెజరర్, చంద్రకాంత్, సెక్రటరీ బండి శ్రీనివాస్ ఉదయ్, కైలాస్, వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ లో మాక్ ఎలక్షన్స్



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకోబడిన నాయకుడి చేత ప్రజా పరిపాలన చేయడమే ప్రజాస్వామ్యం అనే స్ఫూర్తిని విద్యార్థులలో కలిగించేలా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామ శివారులో గల ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ లో అనుసరిస్తున్న ఎన్నికల విధానంపై పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన తీసుకురావడం కోసం శనివారం ఘనంగా మాక్( స్కూల్ లీడర్) ఎలక్షన్స్ నిర్వహింపబడ్డాయని ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పోటీ పడడం జరిగిందని,ఇందులో హెడ్ బాయ్ అభ్యర్థులు ఎం. అభిరామ్ రెడ్డి, వై.అర్జున్ రావు, జి .నిఖిల్, ఎస్ సాత్విక్.అదేవిధంగా హెడ్ గర్ల్ అభ్యర్థులు పి.అక్షర రెడ్డి, వి. స్నేహారెడ్డి నామినేషన్ వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారిగా చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి వ్యవహరించగా అధ్యక్షత వహించిన అధికారులుగా సి.హెచ్ హారిక రెడ్డి,డి.వాసుదేవ రెడ్డి, ఎన్నికల కమిషనర్ గా బి.సారంగపాణి, జి. మధుకర్, అధికారులుగా ఎస్ శ్వేత రెడ్డి , జి.శ్వేత ఎస్. రూపా దేవి, పోలింగ్ అధికారులుగా వహీదా బేగం, డి.కళ్యాణి, కే. ప్రవళిక,పోలింగ్ స హా అధికారులుగా ఎన్. కృష్ణవేణి, కె .ఇంద్రాణి, జి.షర్మిల, రజిత, ప్రశాంత్ వ్యవహరించారు. ఈ ఎన్నికలలో 6 20 మంది విద్యార్థిని విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ఓటు హక్కును వినియోగించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ భగవాన్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ చిట్టి రెడ్డి హారిక రెడ్డి తెలిపారు.

## భారి వర్షాలతో ప్రజలు అప్రవతంగా ఉండాలి

**ప్రజాపక్షం/రేగోడ్ :** గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రేగోడ్ మండల్ ప్రజలు అప్రవతంగా ఉండాలిని రేగోడ్ ఏస్ పోచయ్య ఈసందర్బంగా మాట్లాడుతూ భారి వర్షాలు ఉన్నాయని ఎవ్వరు కూడా సాధారణమైనంతవరకు ఇంటి నుండి బయటికి రావద్దని సూచించారు విద్యార్థులకు వెహికల్ ఇవ్వద్దని అన్నారు ఇచ్చిన వారి పై చర్య తీసుకుంటామని అన్నారు బెల్ట్ షాప్‌ల పై ప్రత్యేక నిఘ ఉంచామని తెలిపారు

## పెద్దకొరుపోలు రోడ్డును పరిశీలించిన అధికారులు

**ప్రజాపక్షం/నెక్కొండ :** మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్ద కొరుపోలు ఇంటికన్నె గ్రామాల మధ్య నీటి ప్రవాహానికి రోడ్డు కొట్టుకుపోవడంతో తాసిల్దార్ వేముల రాజకుమార్ సోమవారం పరిశీలించి రోడ్లు భవనాల అధికారులకు సమాచారం ఇవ్వడంతో, మంగళవారం రోజు రోడ్లు భవనాల శాఖ ఈఈ జితేందర్, నర్సంపేట రోడ్లు భవనాల డి ఇ రమాదేవి, ఏఈ గోపి, లు సంఘటన స్థలం పెద్ద కొరుపోలు, ఇంటికన్నె మధ్య రోడ్డును పరిశీలించారు. అలాగే నెక్కొండ మండలంలోని పలు గ్రామాలను రోడ్లను పరిశీలించారు. అన్ని రోడ్ల పరిస్థితి జిల్లా అధికారులకు నివేదించనున్నట్టు ఆమె తెలిపారు.

## ఒక రోజు మూలవేతనం ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం

### టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరద బాధితులకు తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ ఒక రోజు మూలవేతనం ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం అని టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ తెలిపారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఎనలేని ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం, పశువుల నష్టం ఏర్పడిందని, ఎంతోమంది ప్రజలు నిరాశ్రయులయ్యారని. తెలంగాణ రాష్ట్రం ఊహించని విపత్తును ఎదుర్కొంటూ వేలకోట్ల నష్టాన్ని ఎదుర్కొంటున్నదని,ప్రభుత్వ ఉద్యోగులు అందరం వరద బాధితులకు అండగా నిలిచి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. వీటన్నిటి దృష్టి అందించుకొని తెలంగాణ ఉద్యోగ జేఏసీలోని ఉద్యోగులు,గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు,పెన్షనర్లు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఒక రోజు మూలవేతనాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి సెప్టెంబర్ నెల వేతనంలో మినహాయించుకోవాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరడాన్ని హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ స్వాగతిస్తోందని అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన దొంతి

**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకాని పేటకు చెందిన చిదురాల నవీన్ కుమార్ ప్రశాంతి దంపతుల కుమార్తె చిరంజీవి వైష్ణవి ప్రథమ పుట్టినరోజు కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారి వైష్ణవి ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నాయకుడు అనే వాడు ప్రతి కార్యకర్త ఇంట్లో జరిగే శుభ అశుభ కార్యక్రమాలకు హాజరై వారికి మనోధైర్యం కల్పించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది బండి శివకుమార్, ఓబిసి సెల్ జిల్లా కార్యదర్శి రాచకొండ రఘు, ఎన్ ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ నాయక్, ఎడ్ల కృష్ణయ్య, చల్ల పాపిరెడ్డి, చల్ల శ్రీపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**ప్రజాపక్షం/వెంకటాపూర్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం వైద్యాధికారి డాక్టర్ చీర్ల శ్రీకాంత్ అన్నారు. మండలంలోని జవహర్ నగర్, రామంజపూర్, అడవి రంగాపూర్ గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 152 మంది కి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు చేసి మందులను అందజే శారు. అనంతరం ఇంటింటి ఫీవర్ సర్వేను చేపట్టారు. ఈ సంద ర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా గత కొన్ని రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తు న్నందున ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకో వాలని అన్నారు. పరిసరాలలో నీరు నిల్వ ఉంటే వాటిపై దోమల ఆవాసాలు ఏర్పాటు చేసుకొని మలేరియా డెంగ్యూ వంటి ప్రాణా పాయ రోగాలకు దారి తీస్తాయని తెలిపారు. ఏవైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే స్థానిక ఆరోగ్య ఉపగేంద్రానికి వెళ్లి అక్కడ ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలని పరిస్థితి విషమంగా ఉంటే వెంటనే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని వైద్య సహాయం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డాక్టర్ చందన డాక్టర్ డాక్టర్ సంఘమిత్ర, డాక్టర్ భవ్య హెచ్ వి పుష్పకుమారి ఏఎన్ఎంలు స్వర్ణలత, ఫాతిమా, కనకలక్ష్మి, సుశీల, శోభ రాణి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం

**ప్రజాపక్షం/తొర్రూరు :** ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కమీషనర్ శాంతి కుమార్ ప్రజలను కోరారు. మంగళవారం తొర్రూరు పట్టణంలోని 6వ వార్డులోని ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని, వీటి నుండి మనల్ని మనం రక్షించు కోవాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవ డమే కాకుండా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించా లని కోరారు. అదే విధంగా దోమల నివారణకు ఇంటి పరిసరాలలో వర్షపు నీటిని నిలువ లేకుండా చూసుకోవాలని, అంతే కాకుండా డ్రమ్ములలో, కూలర్లలో, నీటి తొట్లలో, కొబ్బరి చిప్పలలో నీటిని నిలువ లేకుండా చూడాలన్నారు. అనారోగ్యానికి గురైనట్లు అనిపిస్తే వెంటనే సంబం ధిత ఆసుపత్రులలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదే విధంగా చెత్తను వీధులలో వేయకుండా మున్సిపల్ వాహనాలలో వేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాటుపడాలన్నారు. ఈకార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ కట్టస్వామి, డాక్టర్ మహేష్, వార్డు ఆఫీసర్ పట్టాభి, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వర్ష బాధితులను ఆదుకోవాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** రాష్ట్ర వ్యాప్తంగా కురు స్తున్న వర్షాల వల్ల ఇబ్బందులు పడుతున్న వర్ష బాధితులను ఆదుకోవాలని సేవా తరుణి చార్టర్ ప్రెసిడెంట్ లయన్ వి. శారద అన్నారు. మంగళ వారం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి ఆధ్వర్యంలో జిల్లా కాబినేట్ సభ్యురాలు వజినేపల్లి శైలజ జన్మదినం సందర్భంగా తొర్రూరు పట్టణం లోని బీరప్ప నగర్ వరద ముంపు ప్రాంతాలలోని సుమారు 100 మందికి అన్న ప్రసాద వితరణ (అ న్నదానం) చేయడం జరిగింది. ఈసందర్భంగా లయన్ శారద మాట్లాడుతూ గత నాలుగు రోజు లుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు అనేక మంది ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందని, వర్ష బాధితులను ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ఆదుకోవాలని సూచించారు. శైలజ జన్మదినం సందర్భంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో క్లబ్ సభ్యులు డాక్టర్ నాగవాణి, లయన రాధిక, లయన్ శ్రీదేవి, సబిత, తదితరులు పాల్గొన్నారు.

## వరద నష్టాలను నివేదించండి

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** భారీ వర్షాల కార ణంగా ఏర్పడిన వరద నష్టాలను యుద్ధ ప్రతిపాది కన అంచనా వేసి ప్రభుత్వం ద్వారా సహాయ సహ కారాలు అందజేస్తామని మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లు స్పష్టం చేశారు.

## పేకాట స్థావరంపై దాడి.. రూ.34,000నగదు స్వాధీనం



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులో కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం సొద్ది పేట టాస్క్ ఫోర్స్ పోలీసులు స్థానిక పోలీసు లతో కలిసి పేకాట స్థావరం పై దాడి చేసి రూ.34,090 నగదు,8 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అధికారుల నెం.871 2667 445,871 2667446,8712667447 లకు సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## పలు కుటుంబాలకు సురేష్‌నాయక్ పరామర్శ



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండలంలోని పలు కుటుంబా లను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ పరామర్శించడం జరిగింది. మంగళవారం మండలంలోని పాకాల గ్రామానికి చెందిన ఫర్టిలైజర్ షాపు యజమాని యాలపాటి లక్ష్మారెడ్డి తల్లి వెంక టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, అదేవి ధంగా మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీని యర్ కార్యకర్త, ఇటీవల శస్త్ర చికిత్స చేసుకున్న తిరు మణి బిక్షంను, అనారోగ్యంతో మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దిడ్డి బిక్షం కుటుంబాలను సురేష్ నాయక్ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షులు అబ్బుల్ల, కొకడండ్ల పట్టణ అధ్యక్షులు మసురం రవీందర్, పాకాల గ్రామ పార్టీఅధ్యక్షులుయుగంధర్‌రెడ్డి,సోషల్‌మీడియా మండల కో ఆర్డినేటర్ బత్తుల వెంకన్న, మనోహర్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు రాయపురం ఉప్పలయ్య, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కుందూరు అమరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేశగాని కుమారస్వామి, గొల్లపల్లి దేవేం దర్, కోటగిరి కుమార్, సుమన్‌తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప ట్టాలు పొందిన రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం రైతులందరికీ రుణాలు అందజేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూఅటవీపట్టాలకు పంట వారు మాట్లాడుతూ అటవీ పట్టాలు రెండు దఫాలుగా పంపిణీ చేయగా జయ శంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 5000 పైచిలుకు రైతులకు పదివేల ఎకరాల వరకు పట్టాలు పొందాలని పట్టాలు పొందిన నాటి నుండి ఇప్పటివరకు బ్యాంకుల నుండి ఎలాంటి రుణం పొందలేదని బ్యాంకర్లు అటవీ పట్టాలకు పంట రుణాలు ఇవ్వకపోవడం చేత పంట పెట్టుబడి కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులని ఆశ్ర యించి అధిక వడ్డీలు చెల్లించలేక అప్పుల ఊబిలో కూరు కుపోయి వడ్డీ వ్యాపారస్తుల వేధింపులు తట్టుకోలేక నర కయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా రెవెన్యూ భూములకు సంబంధించిన లావని పట్టాలకు కూడా రైతులందరికీ పూర్తిస్థాయిలో పంట రుణాలు ఇవ్వడంలేదని అన్నారు. ఇదివరకు బ్యాంకులో అప్పులు పొందిన వారికే తప్ప కొత్తవారికి అవకాశం ఇవ్వడం లేదని, పట్టా పొందిన ప్రతి ఒక్క రైతుకు బ్యాంకు రుణాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనియె డల రైతులందరినీ పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలకు పూనుకుంటామని రాజేందర్ హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మేకల రాజు, మనేటి బాపు, పొలం పోచయ్య, శివ తదితరులు వున్నారు.

## సభ్యత్వ నమోదులో పాల్గొనండి



**ప్రజాపక్షం/మంగపేట :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న యువజన కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మండలంలో అత్యధిక సభ్యత్వ నమోదు చేసి విజయ వంతం చేయాలని, యూత్ కాంగ్రెస్ మండల అధ్య క్షుడు మురుకుట్ల నరేందర్ అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకోసం తెస్తున్న పథకాలను వివరిస్తూ వారి సమస్య లను తెలుసుకుంటూ గ్రామ గ్రామాన సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని ఆయన కోరారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థి ఇస్సార్ ఖాన్ ని నియోజక వర్గ అభ్యర్థి మారం సుమన్ కి అత్యధిక మెజారిటీ ఇచ్చి వారి విజ యానికి దోహదపడదామని అన్నారు. యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, ప్రధాన కార్య దర్శి చెట్టుపల్లి ముకుందం, మండల గౌరవ అధ్యక్షులు భానుచందర్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు జయ రాజు, కస్ప ముకుందం, ఎద్ల.నరేష్, మద్దెల ప్రవీణ్, బిల్లాటి నరేష్, ఎల్‌పి కిరణ్, ప్రశాంత్ ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్సీ తీన్మార్



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** జనగామసూర్యపేట రహదారి లోని నెల్లుట్ల గ్రామం దగ్గర రోడ్డు ప్రమాదం జరుగగా వరద బాధి తుల సహాయం కోసం కారులో మహబూబాబాద్ జిల్లాకు వెళ్తున్న తీన్మార్ మల్లన్న అది గమనించి ప్రమాదం జరిగిన స్థలానికి చేరు కున్నారు. ప్రమాదం జరిగిన మహిళ తలకు తీవ్ర గాయాలతో స్పృహ కోల్పోగా వెంటనే మహిళ పాదాలను మల్లన్న రుద్ది వెంటనే తన సొంత కారులో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి మల్లన్న మానవత్వాన్ని చాటుకున్నారు.

## పోషకాహార వారోత్సవాలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని సత్యం కాలనీ కుర్మవాడ అంగన్వాడి కేంద్రంలో పోషణమాసం సందర్భంగా పోషకాహార వారోత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్‌వైజర్ పూర్ణిమ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. పిల్లలకు మంచి పోషకవిలువలున్న బాలామృతం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ స్వర్ణలత, ఆయా లక్ష్మి, ప్రమీల, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## మహేష్‌కుమార్‌గౌడ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో అడ్వకేట్, టీపీసీసీ మైనార్టీ వైస్ చైర్మన్ జమాల్ షరీఫ్ మర్యా దపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా వారికి వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తాము కష్టపడి పనిచేశామని, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జిగా ఉండి ఎంపీ గెలుపునకు కృషి చేశామన్నారు. గత 30 సంవత్సరాల నుండి పార్టీలో చురుగ్గా పనిచేయడం జరిగిందన్నారు. కావున ఏదైనా నామినేటెడ్ పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఫసి అహ్మద్, ఎండీ ఫరీద్ అహ్మద్, ఎండీ సాజిద్, ఎండీ అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసంపై అవగాహన

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** అంగన్వాడి సెంటర్లో పోషణ మాసంపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు అవగాహన కల్పించడం జరిగింది. మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలలోని అంగన్వాడి సెంటర్లలో పోషణమాసం కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించగా వారు హాజరై మాట్లాడుతూ ప్రతి సెంటర్లలో అంగన్వాడి టీచర్లకు పిల్లలకు అందుబాటులో ఉన్న ఆసక్తికరమైన పుస్తకాలను చిన్నారు లకు కథలపై ఆసక్తి కలిగించేలా చూడాలని వివరించారు. కథలతో పాటుఆసక్తికరమైన చిత్రాలను చూపిస్తూ సులభతర బాషలో సంభాషణచేయాలని సులభంగా అర్థమవుతుందన్నారు.

## విద్యార్థినికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/రేగొండ :** ఉన్నత చదువుల నిమిత్తం నిరుపేద విద్యార్థి జూపాక ప్రతిభ, కు రేగొండ మండల పి ఎ సి ఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు ఆర్థిక సాయంగా 5000 రూపాయలను అందజేశారు. మంగళవారం కొత్తపల్లి గోరి మండలం దామరంచ పల్లె గ్రామా నికి చేరుకొని జూపాక ప్రతిభ ఇంటికి వెళ్లి భుజం తట్టి నేనున్నా నని చదువు ఇంతటితో ఆగిపోకూడదని 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి ప్రతిభను ఆశీర్వదించారు. ఉన్నత చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్లేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడం విదేశా లకు వెళ్లేందుకు ఆర్థికంగా లేకపోవడంనిరాశ చెందిన ప్రతిభ దాతల ఆర్థిక సాయంతో చదువు కొనసాగించడానికి సిద్ధమైంది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/టేకుమట్ల :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలంలోని వెంకట్రావ్ పల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల రమేష్ గౌడ్ ఇటీవల మృతి చెందగా, మండల గౌడ సంఘం వేదిగా గౌడ కులస్తు లంత రూ.100 నుండి వెయ్యి వరకు తోచిన సహాయం చేయగా పోగైన రూ.18,500 లను మంగళవారం గౌడ సంఘం తరుపున మృతుడి బార్య పెరుమాండ్ల రజిత పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండ్ నీ, 25 కిలోల బియ్యం బస్తాను, మృతుడి కుమారులకు, బార్యకు అందచేశారు. ఇక నుండి ఆపదలో ఉన్న గౌడ కులస్తులను ఆదుకోవడానికి గౌడ సంఘం ద్వారా ఆర్థిక భరోసాను కల్పించేదుకు కలికట్టుగా పని చేస్తామని, గౌడులంతా ఏకమై ఐక్యంగా ఉండాలని గౌడ నాయకులు తెలిపారు. ఈ కార్య క్రమంలో గౌడ కులస్తులు నేరేళ్ళ రామకృష్ణ గౌడ్, కోటగిరి సతీష్ గౌడ్, కొయ్యల చిరంజీవి గౌడ్, నేరేళ్ళ శ్రీనివాస్ గౌడ్, సునీల్ గౌడ్ గౌడ్, ఓం నారయాణ గౌడ్, శంకర్ గౌడ్, కుమార్, కాస గాని గవాస్కర్ గౌడ్, బిక్షపతి, స్వామిగౌడ్, నరసయ్య గౌడ్, చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.